ప్రశ్నించడం కోసం...?

RNI NO. TELTEL/2023/90455

# మన ప్రజాప్రతినిధి

తెలుగు దిన పత్రిక

ఎడిటర్: జి. శ్రీనివాస్ సంపటి : 3 సంచిక :117 శనివారం ఫిబ్రవరి 21 2026, పేజీలు - 4 వేల : 2/-

epaper.manaprajaprathinidhi.com


PUBLISHED FROM: TELANGANA / ANDHRAPRADESH

## జక్కన్నపేటలో పెద్దమ్మ తల్లి మోదటి వార్షికోత్సవం



మెదక్ జిల్లా//ఘనపూర్ :హవెలి ఘనపూర్ మండలం జక్కనపేట గ్రామంలో శ్రీ పెద్దమ్మ తల్లి మోదటి వార్షికోత్సవం సందర్భంగా నిజాంపేట మాజీ జడ్పిటిసి పంజా విజయ్ కుమార్ ముదిరాజ్ కు ఆహ్వాన పత్రికకు జకన్నపేట సర్పంచ్ గ్రామస్తులకు అందజేశారు. పంజా విజయ్ కుమార్ తక్షణ మే50,111 రూపాయలు నగదు విరాళం ను జక్కన్నపేట గ్రామ సర్పంచ్, చామంతుల సత్యనారాయణ.మాట్లాడుతూ అడిగిన వెంటనే పంజా విజయ్ కుమార్ అమ్మవారికి 50,111 విరాళం ఇవ్వడం గర్వాంగా వుందనిన్నరు ఈ సందర్భంగా మాజీ జడ్పీటీసీ పంజా విజయ్ కుమార్ ఆలయ ధర్మ కర్తలు కృతజ్ఞతలు తెలిపారు పంజా విజయ్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి గ్రామాల్లో ముదిరాజ్ కుటుంబాలు అత్యధిక సంఖ్యలో ఉండడం పట్ల పెద్దమ్మ తల్లి దేవతల కాలంలో ముదిరాజులకు సంప్రదాయంగా వస్తున్న ఈ విషయం సందర్భంగా ఇప్పుడు నాటి తరాల వాస్తవ్య పరంగా దేశ పరంపర దైవ్య అనుచరాంగా ఆనవైతిగా నడుస్తున్న ఆరాధ్య దైవ ప్రతిజ్ఞను పెంపొందించుకుంటూ తెలంగాణ రాష్ట్రంలో ముదిరాజ్ కుటుంబీకులు పెద్దమ్మతల్లి ఆలయాలను నిర్వహిస్తూ ప్రతి కుటుంబంలో ఘనంగా పూజలు నిర్వహించుకుంటూ పెద్దమ్మ తల్లి అమ్మవారిని దైవసాక్షిగా వారిని పూజించుకుంటున్నారని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో జక్కన్నపేట సర్పంచ్ చామంతుల సత్యనారాయణ,వార్డు మెంబర్లు,సీనియర్ నాయకులు పాల్గొన్నారు

## పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్మన్ కు సన్మానం



మనప్రజాప్రతినిధి// తేదీ 20/02/2026 శుక్రవారం:తిరుమలగిరి మున్సిపాలిటీ చైర్మన్ సంకేపల్లి రఘునందన్ రెడ్డి మరియు వైస్ చైర్మన్ గోవిందమ్మ రవీందర్ కౌన్సిలర్ సంకేపల్లి జ్యోతి-నరోత్తమ రెడ్డి భూక్య యాకూబ్ నాయక్ ను ఘనంగా సన్మానించిన పద్మశాలి సంఘం అధ్యక్షులు చింతకింది మురళి ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం గౌరవ వర్గ సభ్యులు మహేశ్వరం జయ చందర్, ఉపాధ్యక్షులు ఏల అంజయ్య జిల్లా ఉపాధ్యక్షులు వైట్ల మురళి ప్రధాన కార్యదర్శి అభిలాష్ కోశాధికారి గజ్జల ఉపేందర్ కార్యవర్గ సభ్యులు సాయి, కోమటి శేఖర్ ,సోమనారాయణ మిర్యాల యాదగిరి, అక్కల రమేష్, జెల్ల కొండయ్య తుమ్మ రాజు, తదితరులు పాల్గొనడం జరిగింది.

## యూరియా యాప్ రైతుల్లో గజిబిజి తక్షణమే తొలగించాలి



### - సిపిఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు ధనుంజయ నాయుడు విజ్ఞప్తి

నేరేడుచర్ల (మన ప్రజా ప్రతినిధి దినపత్రిక ): యూరియా యాప్ ను తొలగించి రైతుల ఇబ్బందులను తీర్చాలి అని సిపిఐ రాష్ట్ర కమిటీ సభ్యులు ధూళిపాళ ధనుంజయ నాయుడు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు శుక్రవారం నాడు ఆయన సూర్యాపేట జిల్లా నేరేడుచర్లలో తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం మండల అధ్యక్షుడు మండల సిపిఐ కార్యదర్శి కత్తి శ్రీనివాసరెడ్డి, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా సహాయ కార్యదర్శి రావుల సత్య తో కలిసి పాత్రికేయులతో మాట్లాడుతూ...... ప్రభుత్వం ప్రవేశపెట్టిన యూరియా యాప్ వలన రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పిఎసిఎస్ కేంద్రాల అధికారులు సమయం కేటాయించి బుకింగ్ చేస్తున్నారని, ఆ సమయంలో ఓటిపిలు పంపి సబ్మిట్ చేసే సమయానికి నిల్వలు సున్నా చూపుతున్నాయని సెకన్ల సమయంలోనే యూరియా నిల్వలు ఖాళీ అవుతున్నాయని నేరేడుచర్ల ప్రాంతంలో ఉన్న రైతులకు 75 కిలోమీటర్ల దూరంలో ఉన్న తొండా తిరుమలగిరిలో యూరియా అలాట్ చేస్తున్నారని, రైతులు సెల్ ఫోన్లు పట్టుకొని యాప్ అర్థం కాక దిక్కులు చూస్తున్నారని అసలు ఈ యాప్ పెట్టిన వాడిని ఏం చేయాలో అర్థం కావట్లేదు అని వారు అన్నారు గత ఖరీఫ్ లో కూడా యూరియా కోసం రైతులు నానా అవస్థలు పడ్డారని ఇప్పుడు యాప్ పెడితే ఇబ్బందులు తగ్గుతాయని భావిస్తే రబీ సీజన్లో కూడా రైతులు యూరియా కోసం నానా అవస్థలు పడుతున్నారని నిమిషాల్లోనే యూరియా అయిపోతుందని దిక్కు తోచని రైతులు ధర్నాలకు రాస్తారోకోలకు దిగుతున్నారని నిరక్షరాస్యులయిన రైతులు యాప్ విధానాన్ని అర్థం చేసుకోలేక కష్టాలు పడుతున్నారని అందువల్ల రైతులకు సరిపడా యూరియాను పిఎసిఎస్ కేంద్రాల్లో రైతాగానికి అందుబాటులో ఉంచి వారి ఇబ్బందులు తొలగించాలని వారు సూచించారు

## మైత్రి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎగ్జామ్ ప్యాడ్స్ అందజేత




మన ప్రజా ప్రతినిధి కొండపాక(కుకునూరు పల్లి) మండల్:శుక్రవారం కుకునూరు పల్లి మండల కేంద్రంలో మైత్రి ఫౌండేషన్ ఆధ్వర్యంలో గ్రామ కుకునూరు పల్లిలో వందమంది పదవ తరగతి విద్యార్థులకు ఎగ్జామ్స్ ప్యాడ్స్ పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మైత్రి ఫౌండేషన్ సభ్యులు మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థులకు పరీక్షల సమయంలో ఉపయోగపడడం కోసం సాక్షి దినపత్రికలో వచ్చినటువంటి మోడల్ పేపర్లను చూసి పదవ తరగతి పిల్లలకు ఉపయోగపడుతుందని గతంలో కొన్ని సాక్షి పేపర్లను ఇవ్వడం జరిగింది మరియు అదేవిధంగా శుక్రవారం రోజు 100 ఎగ్జామ్ ప్యాడ్లను అందించడం జరిగింది మరియు ఈ సంవత్సరం టాప్ స్కోర్ చేసిన ముగ్గురు విద్యార్థులకు 1స్ 2అ 3తీస వచ్చిన విద్యార్థులకు మంచి బహుమతులు ఇస్తామని తెలియజేయడం జరిగింది. మైత్రి ఫౌండేషన్ ఎప్పటికీ పేద పిల్లల చదువుల కొరకు పనిచేస్తుందని మైత్రి ఫౌండేషన్ సభ్యులు తెలియజేయడం జరిగింది. ఎంఈఓ సత్తయ్య మాట్లాడుతూ 2006 సంవత్సర పూర్వ విద్యార్థులు మైత్రి ఫౌండేషన్ స్థాపించి విద్యార్థులకు ఇలా సహాయం చేయడం చాలా మంచి కార్యక్రమం అని ఎంఈఓ సత్య మైత్రి ఫౌండేషన్ సభ్యులను అభినందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎంఈఓ సత్తయ్య సార్ మరియు ప్రధానోపాధ్యాయులు మరియు మైత్రి ఫౌండేషన్ సభ్యులు విద్యార్థులు పాల్గొన్నారు.

## మెనూ ప్రకారం వంటలు ఉండకపోవడం పై కలెక్టర్ ఆగ్రహం





మన ప్రజా ప్రతినిధి కొండపాక మండల్ :వెలికట్ట గ్రామంలో గల మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనం ప్రక్రియను జిల్లా కలెక్టర్ కె. హైమావతి ఆకస్మికంగా తనిఖీ చేశారు. అన్నం, పప్పు ఆలుగడ్డ టమాటా కూరను పరిశీలించారు. మెనూ ప్రకారం సాంబారు ఎందుకు చెయ్యలేదని రోజు మెను పాటిస్తున్నారా అని అసహనం వ్యక్తం చేశారు. కామన్ డైట్ మెనూ తప్పనిసరిగా పాటించాలని లేని యెడల కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. పాఠశాల వాతావరణం చాలా బాగుంది కానీ పిల్లల అడ్మిషన్ లు 29 విద్యార్థులు మాత్రమే ఉన్నారని ఆశించిన స్థాయిలో లేనందున అసహనం వ్యక్తం చేశారు. వచ్చే ఏడాదిలో గ్రామంలో తిరిగి ఎక్కువ మొత్తంలో అడ్మిషన్ లు పెంచాలని ప్రిన్సిపల్ ,ఉపాధ్యాయులను ఆదేశించారు.

## చిన్న మల్లన్న దేవాలయానికి రాష్ట్రవ్యాప్త గుర్తింపు తీసుకురావాలి



మన ప్రజా ప్రతినిధి దినపత్రిక,చేర్యాల,జనగామ నియోజకవర్గం:జనగామ నియోజకవర్గం, చేర్యాల పట్టణ కేంద్రంలోని చిన్నిమల్లన్న రేణుక ఎల్లమ్మ, దేవాలయం లో అధ్యక్షులు ఆడెపు చంద్రయ్య, ఆధ్వర్యంలో ఒడి బియ్యం మరియు పెద్ద ఎత్తున అన్న ప్రసాదం వితరణ కార్యక్రమం జరిగింది.అనంతరం తొమ్మిదవ వార్డ్ కౌన్సిలర్,వీరబత్తిని సదానందంని మల్లన్న దేవాలయం కమిటీ గజమాల తో సత్కరించడం తోపాటు సిద్దిపేట పద్మశాలి సంఘము కార్యవర్గమున కు సన్మానం చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్త నాగుల వెంకటేశం, మాట్లాడుతూ చిన్నిమల్లన్న దేవాలయంను,పెద్ద ఎత్తున అభివృద్ధి చేయాలని, రాష్ట్రవ్యాప్త గుర్తింపు తీసుకురావాలని పిలుపు ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమం లొ పెద్ద ఎత్తున శివసత్తులు,దేవాలయం ధర్మకర్తలు,ఇప్పకాయల మల్లేశం, దూడం వెంకటేశం,ఢౌట రవీందర్,ఇప్పకాయల రాం చంద్రం,కూడిక్యాల నరేష్,మాజీ కౌన్సిలర్ ఆడెపు నరేందర్,పద్మశాలి సంఘము అధ్యక్షులు కొక్కుల సురేందర్,కార్యదర్శి పాము బాలనర్సయ్య, కోశాధికారి మలిపెద్ది వెంకటేశ్వర్లు,యువజన సంఘము అధ్యక్షులు ఆడెపు మహేష్, కార్యదర్శి గొనె శివకుమార్,నాగుల యశ్వంత్,సిద్దిపేట సంఘము అధ్యక్షులు కాముని రాజేశం ,కార్యదర్శి అంబులెన్సు బాలరాజు, గుండు రవి,కుల పెద్దలు,యువజన సంఘము సభ్యులు,మల్లన్న దేవాలయం భక్తులు,దేవాలయం పూజారి ఇప్పకాయల భాస్కర్,తదితరులు పాల్గొన్నారు.

## అలియాబాద్ మున్సిపాలిటీ చైర్మన్‌గా కమటం శిరీష కృష్ణారెడ్డి బాధ్యతల స్వీకరణలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు



మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక మేడ్చల్ జిల్లా:అలియాబాద్ మున్సిపాలిటీ చైర్మన్‌గా శిరీష కృష్ణారెడ్డి శుక్రవారం నాడు అలియాబాద్ మున్సిపాలిటీ కార్యాలయంలోని చైర్మన్ ఛాంబర్‌లో పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మేడ్చల్‌మల్కాజ్గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తోటకూర వజ్రెష్ యాదవ్ హాజరై శిరీష కృష్ణారెడ్డి గారికి అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మల్లిపెద్ది సుధీర్ రెడ్డి, టీపీసీసీ అధికార ప్రతినిధి సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, రాష్ట్ర నాయకులు నక్క ప్రభాకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.కొత్త చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన శిరీష కృష్ణారెడ్డి పట్టణ అభివృద్ధి, మౌలిక వసతుల మెరుగుదల, ప్రజల సమస్యల పరిష్కారానికి కట్టుబడి పనిచేస్తానని తెలిపారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మున్సిపాలిటీ అభివృద్ధికి పూర్తి సహకారం అందిస్తామని, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పరిపాలన సాగాలని ఆకాంక్షించారు.

## ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశానికి వజ్రేష్ యాదవ్,హరి వర్ధన్ రెడ్డి, నక్క ప్రభాకర్



మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక మేడ్చల్ జిల్లా :మేడ్చల్ నియోజకవర్గం గ్రేటర్ హైదరాబాద్ గుండ్ల పోచంపల్లి సర్కిల్ నిర్మితమైన ఇందిరమ్మ ఇల్లు గృహ ప్రవేశ పూజా కార్యక్రమంలో మేడ్చల్ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్ టీపీసీసీ అధికార ప్రతినిధి సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, రాష్ట్ర నాయకులు నక్క ప్రభాకర్ గౌడ్ పాల్గొన్నారు. కార్యక్రమంలో స్థానిక మాజీ ప్రజా ప్రతినిధులు,కాంగ్రెస్ నాయకులతో కలిసి లబ్ధిదారుల ఇందిరమ్మ ఇండ్లను ప్రారంభించి పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు.

మన
# ప్రజాప్రతినిధి
దినపత్రిక

శనివారం ఫిబ్రవరి 21 2026



## ఆకునూరు గ్రామంలో నూతన వ్యవసాయ పద్ధతులపై శిక్షణ కార్యక్రమం



మన ప్రజాప్రతినిధి దినపత్రిక, చేర్యాల, జనగామ నియోజకవర్గం:జనగామ నియోజకవర్గం,చేర్యాల మండలం, ఆకునూరు గ్రామంలో షెడ్యూల్డ్ కులాల ఉప ప్రణాళిక (రాజుస్రా) కింద "మెరుగైన మక్కా సైలేజ్ పద్ధతుల ప్రచారం ద్వారా మెరుగైన మేత భద్రత"అనే శిక్షణకమ్ఇన్పుట్ పంపిణీ కార్యక్రమాన్ని 20 ఫిబ్రవరి 2026న హైదరాబాద్‌లోని రాజేంద్ర నగర్‌లో ఉన్న వింటర్ నర్సరీ సెంటర్ ద్వారా,ఐ సి ఏ ఆర్. ఇండియన్ ఇనిస్ట్యూట్ ఆఫ్ మైజ్ వ్యవసాయ శాఖ తో కలిపి విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం వంద మంది షెడ్యూల్డ్ కులాల రైతుల ప్రయోజనార్థం నిర్వహించబడింది. మెరుగైన మక్కా సాగు పద్ధతులు మరియు సైలేజ్ తయారీ సాంకేతికతలపై రైతుల అవగాహనను పెంపొందించడం ద్వారా స్థిరమైన మేత లభ్యతను నిర్ధారించడం మరియు పశు ఉత్పాదకతను మెరుగుపరచడం ఈ కార్యక్రమం యొక్క ప్రధాన లక్ష్యం.ఎస్ సి ఎస్ పి. కార్యక్రమంలో భాగంగా, పాల్గొన్న రైతులకు వ్యవసాయ ఇన్‌పుట్లు పంపిణీ చేయబడాయి.ప్రతి రైతుకు ఒక బ్యాటరీతో పనిచేసే స్ప్రేయర్,ఒక టార్పాలిన్ (ప్లాస్టిక్ షీట్) మరియు ఒక పార (స్పేడ్) అందజే యబడింది. అదనంగా,వ్యవసాయ యాంత్రీకరణను మరియు సమూహ సాగును ప్రోత్సహించడానికి రైతు ఉత్పత్తిదారుల సంఘాలకు ఎనమిది పవర్ వీడర్లను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమం ద్వారా లబ్ధిదారులకు అందించిన మొత్తం వ్యయం పది లక్షలరూపాయలు.ఈ కార్యక్రమానికి ఆకునూర్ గ్రామ సర్పంచ్ రవి,రాంపూర్ గ్రామ సర్పంచ్ కొమురయ్య, చేర్యాల డివిజన్ ఆత్మ చైర్మన్ తిరుపతి,మరియు డివిజన్ వ్యవసాయ అధికారి రాధిక,మరియు మండల వ్యవసాయ అధికారి భోగేశ్వర్ మరియు మండల వ్యవసాయ అధికారి రామకృష్ణ,ఏఈఓ పూజ,వింటర్ నర్సరీ సెంటర్,ఐ సి ఏ ఆర్,ఐఐఎంఆర్,ఇన్‌చార్జి డా.ఎన్.సునీల్ నాయకత్వం వహించారు.షెడ్యూల్డ్ కులాల రైతులను సామర్థ్యవృద్ధి మరియు సమయానుకూల ఇన్‌పుట్ మద్దతు ద్వారా శక్తివంతం చేయడంలో ఎస్ సి ఎస్ పి. పథకం ప్రాధాన్యతను ఆయన వివరించారు.మేత భద్రతను బలోపేతం చేయడంలో మరియు రైతుల ఆదాయాన్ని పెంచడంలో మక్కా మరియు మక్కా సైలేజ్ కీలక పాత్రను పోషిస్తాయని ఆయన హితవు పలికారు.అనంతరం లబ్ధిదారులకు వ్యవసాయ ఇన్‌పుట్లను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో వింటర్ నర్సరీ సెంటర్,ఐ సి ఏ ఆర్,ఐ ఐ ఎం ఆర్,కు చెందిన శాస్త్రవేత్తలు డా.పి.ఎల్. సౌజన్య మరియు డా.యతీష్ కె.ఆర్.పాల్గొన్నారు.వారు మక్కా ఒక బహుముఖ వినియోగ పంటగా ఉన్న ప్రాధాన్యతను వివరించడంతో పాటు, ముఖ్యంగా చిన్న మరియు సన్నకారు రైతుల పశువులకు సంవత్సరమంతా మేత అవసరాలను తీర్చడంలో సైలేజ్ సాంకేతికత ప్రాముఖ్యతను వివరించారు.ఈ కార్యక్రమాన్ని శ్రీమతి టి. రాధిక,సహాయ వ్యవసాయ డైరెక్టర్ సమర్థవంతంగా నిర్వహించారు.శాస్త్రవేత్తలు మరియు రైతుల మధ్య సజీవ పరస్పర చర్చతో ఈ కార్యక్రమం ముగిసింది.ఎస్ సి ఎస్ పి.కార్యక్రమం ద్వారా సమగ్ర వ్యవసాయ అభివృద్ధి మరియు స్థిరమైన జీవనోపాధి మెరుగుదల పట్ల ఐ సి ఏ ఆర్,ఐ ఐ ఎం ఆర్, యొక్క నిబద్ధతను ఈ కార్యక్రమం ప్రతిబింబించింది.

## ఫార్మర్ రిజిస్ట్రేషన్ తప్పనిసరి రైతులకు ఏఈఓ సంతోష్ సూచన



(మన ప్రజా ప్రతినిధి ఫిబ్రవరి 20):దొమ్మాట క్లస్టర్ వ్యవసాయ విస్తరణాధికారి (ఏ ఈ ఓ) సంతోష్ కుమార్ మాట్లాడుతూ ప్రతి రైతు తప్పనిసరిగా ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. దేశంలోని ప్రతి రైతుకు ప్రత్యేక గుర్తింపుగా 14 అంకెలతో కూడిన ఫార్మర్ ఐడీ ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిన నేపథ్యంలో వ్యవసాయ శాఖ ఈ ప్రక్రియను వేగవంతం చేస్తోంది. వ్యవసాయ రంగాన్ని పూర్తిగా డిజిటలైజేషన్ చేయాలనే లక్ష్యంతో ఈ ప్రాజెక్టును అమలు చేస్తున్నారు.రైతులు తమ భూముల వివరాలను ఫార్మర్ రిజిస్ట్రేషన్‌లో నమోదు చేసుకోవాల్సి ఉంటుంది. రాష్ట్రవ్యాప్తంగా రైతుల ఆధార్ సంఖ్యకు అనుసంధానం చేసి ఫార్మర్ ఐడీ కేటాయిస్తారు. రెవెన్యూ శాఖ వద్ద ఉన్న భూ యాజమాన్య వివరాల ఆధారంగానే ఈ ఐడీలు జారీ చేయబడతాయని అధికారులు తెలిపారు.ఫార్మర్ ఐడీ వల్ల లాభాలు:పభుత్వ పథకాల లబ్ధి సులభంగా అందుతుంది పీఎం-కిసాన్ సాయానికి ఫార్మర్ ఐడీ తప్పనిసరిరైతు వివరాలు ఖచ్చితంగా నమోదు కావడంతో పారదర్శకత పెరుగుతుందిబీమా, రాయితీలు, రుణాలు వంటి సేవలు త్వరగా పొందవచ్చుఒకే ఐడీ ద్వారా లబ్ధి నేరుగా బ్యాంకు ఖాతాలో జమ అవుతుందిభవిష్యత్ పథకాల అమలులో సౌలభ్యం, మోసాలు తగ్గే అవకాశంఅవసరమైన పత్రాలు: ఆధార్ కార్డు నంబరు, భూమి పాసుపుస్తకం, ఆధార్‌కు లింక్ అయిన మొబైల్ నంబర్.ఎక్కడ నమోదు చేసుకోవాలి?రైతులు తమ గ్రామంలోని రైతు వేదికలో ఉన్న వ్యవసాయ విస్తరణాధికారిని సంప్రదించి ఉచితంగా నమోదు చేసుకోవచ్చు. అలాగే మీ సేవ కేంద్రాల్లో రూ.15 చెల్లించి కూడా ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకునే సౌకర్యం ఉంది.

## లింగాల గ్రామంలో ఇందిరమ్మ గృహ ప్రారంభోత్సవం చేసిన ఎమ్మెల్యే రాగమయి దయానంద్
## ఏ యం సీ చైర్మన్ బాగం నీరజ ప్రభాకర్ చౌదరి



కల్లూరు మన ప్రజా ప్రతినిధి న్యూస్ పిబ్రవరి 20 : మండల పరిధి లింగాల గ్రామానికి చెందిన మునిగంటి లీలావతి శ్రీను ఇందిరమ్మ నూతన గృహ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా సత్తుపల్లి మహిళా శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ విజయకుమార్, కల్లూరు ఏ యం సీ మహిళా చైర్మన్ బాగం నీరజ ప్రభాకర్ చౌదరి హాజరై ఇందిరమ్మ గృహం నూతనంగా నిర్మించిన గృహాన్ని వారు ప్రారంభోత్సవం చేశారు అనంతరం వారు లీలావతి శ్రీను వారు నిర్మించుకున్న నూతన గృహంలో అల్పాహారాన్ని ఆరగించారు అందులో భాగంగా పెద్దకొరుకొండి గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మాదిరాజు అన్నమరాజు తండ్రి మాదిరాజు జగన్నాథరాజు మృతి చెందిన విషయం తెలుసుకున్న వారు పెద్దకొరుకొండి అన్నమరాజు వారి నివాస గృహానికి వెళ్లి జగన్నాథరాజు పార్థివ దేహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ జగన్నాథరావు మృతి బాధాకరమని ఆయన గ్రామానికి ఎన్నో విశిష్ట సేవలు అందించారని వారు తెలిపారు. అనంతరం రాజు కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేసి వారికి మనో ధైర్యాన్ని కలుగజేశారు ఈ కార్యక్రమంలో కల్లూరు ఏ యం సీ మహిళా చైర్మన్ బాగం నీరజ ప్రభాకర్ చౌదరి పుర చైర్మన్ ధరావత్ మోహన్ నాయక్ వైస్ చైర్మన్ శీలం కోటేశ్వరి కృష్ణారెడ్డి ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య సంఘ అధ్యక్షులు పసుమర్తి చంద్రరావు అంకిరెడ్డి సత్యనారాయణరెడ్డి ఆళ్లకుంట నరసింహారావు లక్కినేని కృష్ణ జిల్లెళ్ళ కృష్ణారెడ్డి పెద్దబోయిన శ్రీను శివకుమార్ నాయక్ పుర కౌన్సిలర్లు మాధవ్ జిల్లెళ్ళ స్వాతి భాస్కర్ రెడ్డి ఉబ్బన రాంబాబు కిష్టంశెట్టి ఏడుకొండలు ఉస్మాన్ ఉబ్బన ప్రభాకర్ రావు యాస నాగమణి శ్రీకాంత్ ఖమ్మంపాటి రాధా వీరస్వామి లింగాల గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేవరపల్లి మంగపతి ఏపూరి సాంబశివరావు తక్కిళ్ళపాటి దుర్గాప్రసాద్ మద్దినేని లోకేష్ పోట్రు అర్జునరావు పిచ్చిరెడ్డి మద్దినేని గోపాలరావు మునిగంటి బాబు బీరవల్లి దిద్యాలు మేకల దేవదాసు కాంతారావు శ్యాం వేము నరసింహారావు బాడిస కృష్ణయ్య సోమయ్య సురేష్ పెంటయ్య మానుకొండ చంద్రం మునిగంటి నరసింహారావు కాటేపల్లి కిరణ్ నోటి కృష్ణారెడ్డి ఉబ్బన కరుణాకర్ రావు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## క్యాడెట్లను అభినందించిన జిల్లా- ఎస్పీ



జలుమూరు:ఫిబ్రవరి 20(ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక):జలమూరు మండలం శ్రీముఖలింగం దేవస్థానం వద్ద వంశధార నదిలో నిర్వహించిన పవిత్ర చక్రతీర్థ స్నానాలలో భక్తులకు ఐఎసి డిఫెన్స్ అకాడమీ క్యాడెట్స్ సహాయం చేస్తూ సేవా కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భారీగా తరలివచ్చిన భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా మార్గనిర్దేశం చేయడం, రద్దీ ప్రాంతాల్లో భద్రతా ఏర్పాట్లలో సహకరించడం వంటి పనుల్లో క్యాడెట్లు చురుకుగా పాల్గొన్నారు. భక్తులు సురక్షితంగా స్నానాలు చేయడానికి అవసరమైన సూచనలు ఇవ్వడం, క్యూలైన్లను సక్రమంగా నిర్వహించడం, వృద్ధులకు ప్రత్యేక సహాయం అందించడంలో క్యాడెట్లు తమ బాధ్యతను సమర్థవంతంగా నిర్వర్తించారు. సేవాభావం, క్రమశిక్షణ, సమన్వయంతో చేసిన భద్రతాపరమైన చర్యల భాగంగా పోలీస్ అధికారులతో సమన్వయం చేస్తూ క్యాడెట్లు బందోబస్తులో పాల్గొన్నారు. పోలీస్ శాఖతో కలిసి పనిచేస్తూ శాంతి భద్రతలు కాపాడడంలో తమ వంతు పాత్ర పోషించారు. ఈసందర్భంగా క్యాడెట్ల క్రమశిక్షణ, సేవాతత్వం సమర్థతను అధికారులు అభినందించారు. అకాడమీ వివిధ సామాజిక, సేవా, ప్రజాహిత కార్యక్రమాలలో నిరంతరం పాల్గొంటూ సేవలు అందిస్తున్నందుకు, ఈ పవిత్రచక్రతీర్థ స్నానాల కార్యక్రమాన్ని కూడా సమర్థవంతంగా నిర్వహించినందుకు దేవాదాయ శాఖ అధికారులు, జిల్లా ఎస్పి కె.వి.మహేశ్వరరెడ్డి ప్రత్యేకంగా అభినందించారు. దేశ సేవే లక్ష్యంగా ముందుకు సాగాలని, భవిష్యత్తులో దేశ సరిహద్దుల్లో సైనికాధికారులుగా దేశానికి గౌరవం తీసుకురావాలని ఎస్పి ఆకాంక్షించారు. ఈ సేవా కార్యక్రమాలు ద్వారా క్యాడెట్లు సమాజంతో మమేకమవుతూ బాధ్యతాయుత పౌరులుగా ఎదుగుతున్నారని, భవిష్యత్తులో దేశభక్తి, సామాజిక బాధ్యతాభావం, నాయకత్వ లక్షణాలు దేశ రక్షణలో కీలక పాత్ర పోషించే స్థాయికి చేరుకోవడం అకాడమీ ప్రధాన లక్ష్యమని నిర్వాహకులు తెలిపారు.

## రాజ్ పల్లి గ్రామంలో కళ్యాణం కమనీయం నూతన ఫంక్షన్ హాల్ సూపర్బ్
## ఎంపీ రఘునందన్ రావు ,మాజీ డిప్యూటీ స్పీకర్ అభినందన








మెదక్ జిల్లా:- మన ప్రజాప్రతినిధులు దినపత్రిక మెదక్ మండలం గ్రామం రాజ్ పల్లి ఫిబ్రవరి తేదీ:-20/2/26: నూతన హంగులతో నూతన టెక్నాలజీతో వివాహాలకు పేరటలకు రిసెప్షన్ లకు సౌకర్యంతమైన డైనింగ్ హాల్ విశాలమైన మ్యారేజ్ హాల్ కళ్యాణం కమనీయం ఫంక్షన్ హాల్ సుందరంగా ముస్తాబయిందని మెదక్ ఎంపీ రఘునందన్ రావు ఖమెదక్ మండలంలోని రాజ్ పల్లి గ్రామంలో కళ్యాణం కమనీయం ఫంక్షన్ హాల్ ను మెదక్ ఎంపీ రఘునందన్ రావు ముఖ్యఅతిథిగా విచ్చేసి యజమాన్యంతో కల్సి పూజలో పాల్గొన్నారు. నూతన ఫంక్షన్ హాల్ ను చూసి యజమాన్యాన్ని అభినందించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ హైటెక్నాలజీతో ఫంక్షన్ హాల్ కట్టడం గొప్ప విషయమని తెలిపారు. అనంతరం మెదక్ జిల్లా టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మాదేవేందర్ రెడ్డి విచ్చేశారు. టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కాంటారెడ్డి తిరుపతిరెడ్డి యజమాన్యానికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమం లో రాజ్ పల్లి సర్పంచ్ దొంతి నారాయణ గ్రామ వార్డు సభ్యులు బిజెపి మెదక్ జిల్లా వాల్దాస్ మల్లేశం గౌడ్ మాజీ జిల్లా అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్ మెదక్ జిల్లా కిసాన్ మోర్చ అధ్యక్షులు బైండ్ల సత్యనారాయణ మున్సిపల్ బీజేపీ కౌన్సిలర్లు అఖిల భరత్ రాజమణి మెదక్ పట్టణ అధ్యక్షుడు నాయిని ప్రసాద్ రంజిత్ రెడ్డి నల్లల విజయ్ కుమార్ టిఆర్ఎస్ నాయకులు నవీన్ కుమార్ చందు గౌడ్ పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పేదల కళ్ళల్లో ఆనందమే... ప్రజా ప్రభుత్వం లక్ష్యం
## కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్



మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక మేడ్చల్ జవహర్ నగర్ :పేదల కళ్ళల్లో ఆనందమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని, ఆరు గ్యారంటీ పథకాలతో తెలంగాణ స్వర్ణయుగలంలా మారుతుందని జవహర్ నగర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్ అన్నారు. మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ , కీసర సర్కిల్ పరిధి జవహర్ నగర్ లో నూతనంగా నిర్మాణమైన ఇందిరమ్మ ఇళ్ళను జవహర్ నగర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్ ఆధ్వర్యంలో శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ యాదవ్ మాట్లాడుతూ అర్హులైన పేదవాడికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తున్నామని, సీఎం రేవంత్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్ గారి సారథ్యంలో జవహర్ నగర్ లో అత్యధికంగా ఇందిరమ్మ ఇళ్ళు వచ్చాయని, లబ్ధిదారులు ఇళ్ళు పూర్తయినందుకు సంతోషంగా ఉన్నారని అన్నారు. తెలంగాణలో అత్యధికంగా కార్పొరేషన్, మున్సిపాలిటీలను కాంగ్రెస్ కైవసం చేసుకుందంటే ప్రజా పాలనకు ప్రజలు జై కొట్టారని పేర్కొన్నారు. అనంతరం ఇందిరమ్మ ఇళ్ళ లబ్ధిదారులు కాంగ్రెస్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు బల్లి శ్రీనివాస్ గుప్తా, బింగి సతీష్ గౌడ్, యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు మాట్లా వినయ్ కుమార్, ఎర్రగుడ్ల వెంకటేశ్వర్లు, యాదగిరి యాదవ్, పద్మారావు, రాజుయాదవ్, అజయ్ కుమార్, సోమేశ చారి,సాయి కృష్ణతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## నీటి కోసం రోడ్డు ఎక్కిన రైతులు




మన ప్రజా ప్రతినిధి తెలుగు దిన పత్రిక మెదక్ జిల్లా చేగుంట:చేగుంట మండలం పోలిమామిడి కిష్టాపూర్ గ్రామం వద్ద నిజాంపేట్ మండల్, కల్వకుంట వెంకటాపూర్ గ్రామ రైతులు తమ పంట పొలాలకు మల్లన్న సాగర్ కాలువ నుండి తమ గ్రామానికి కాల్వ ద్వారా నీరు ఇవ్వాలని , మందు డబ్బాలతో రామాయంపేట టూ దౌల్తాబాద్ వెల్లే రహదారి పైన రాస్తారో నిర్వహించారు, విషయం తెలుసుకున్న చేగుంట ఎస్సై చైతన్యకుమార్ రెడ్డి, తాసిల్దార్ శివప్రసాద్, ఇరిగేషన్ ఏ ఈ,మమత సంఘటన స్థలానికి చేరుకొని రైతులతో మాట్లాడి త్వరలోనే మీకు న్యాయం చేస్తామని తెలపడంతో రైతులు రాస్తారోకూ విరమించారు.

# తపస్ పల్లి సర్పంచిని వెంటనే సస్పెండ్ చేయాలి

మన ప్రజా ప్రతినిధి దినపత్రిక, చేర్యాల, జనగామ నియోజక వర్గం: జనగామ నియోజకవర్గం, కొమురవెల్లి మండలం,తపస్ పల్లి గ్రామంలోని ఈరోజు పాలకవర్గంతో గ్రామసభ నిర్వహించడం జరిగింది.ఇట్టి గ్రామ సభలో గతంలో జరిగేన విషయాలపై చర్చించడం జరిగింది. అందులో మొదటి అంశం గతంలో రికార్డు లేనందున గ్రామ పంచాయతీ తీర్మానం ఇవ్వాలని స్కూలు హెచ్ఎంను కొరడం జరిగింది.రెండవ అంశం ఏమనగా గత పది సంవత్సరాలు పాలించిన






బిఆర్ఎస్ ప్రభుత్వంలో కొందరు గ్రామంలో రూల్స్ కు విరుద్ధంగా వాళ్ల ఇంటి మెట్లను సీసీ రోడ్లపై కట్టడం జరిగింది అట్టి సమస్యను గ్రామపంచాయతీ అధికారులకు ఫిర్యాదు ఇచ్చిన వ్యక్తులపై తపస్ పల్లి గ్రామ సర్పంచ్ పుట్ట కనకరాజు తన అనుచరులతో ఫిర్యాదు చేసిన వ్యక్తులపై బూతులు తిట్టిపించడం జరిగింది.గ్రామ సభలో అధికారుల ముందు, గ్రామ ప్రజల ముందు,తన అనుచరులను గొడవకు దించడంతో గ్రామస్తులు అందరూ అవక్కయ్యారు ఇలాంటి రౌడీయిజం చేసే సర్పంచిని వెంటనే సస్పెండ్ చేయాలని కోరారు.న్యాయం కోసం అధికారులకు ఫిర్యాదు ఇచ్చిన వ్యక్తులపై తన అనుచరులతో గొడవలు చేపిస్తున్న సర్పంచ్ పై వెంటనే చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.ఇట్టి గ్రామసభలో తపస్ పల్లి గ్రామ పాలకవర్గం,కొమరవెల్లి మండల ఎం పి ఓ.శ్రీనివాస్ వర్మ,పంచాయతీ కార్యదర్శి మురలీకృష్ణ, సిబ్బంది,మరియు గ్రామస్తులు పాల్గొనడం జరిగినది




# 6వ తరగతిలో ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానం



జలుమూరు:ఫిబ్రవరి 20 (ప్రజాప్రతినిధి తెలుగు దినపత్రిక):జలుమూరు మండలం కరవంజ ఏపీ మోడల్ స్కూల్లో 6వ తరగతిలో ప్రవేశాలకు డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ నోటిఫికేషన్ విడుదల చేసిందని ప్రిన్సిపాల్ శివకుమార్ శుక్రవారం తెలిపారు. ఏప్రిల్ 12వ తేదీన ప్రవేశ పరీక్ష ఉంటుందన్నారు. మార్చి 30వ తేదీలోగా వెబ్సైట్లో దరఖాస్తు చేసుకోవచ్చున్నారు. రూ.200 ప్రవేశ రుసుం కాగా.. ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు రూ.125 మాత్రమే చెల్లించవచ్చున్నారు. అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

# ఆతహార్ హమ్మద్ ఆక్రమించిన ప్రభుత్వ భూమిని గుర్తించి ప్రభుత్వ స్వాధీనం పరుచుకోవాలి



మన ప్రజా ప్రతినిధి దినపత్రిక,చేర్యాల జనగామ నియోజకవర్గం :జనగామ నియోజకవర్గం,చేర్యాల మండలం ముత్యాల గ్రామ శివారులోని గ్రామానికి ఆనుకొని ఉన్న సర్వే నంబర్ 1197 ప్రభుత్వ పంచరావి సుమారు రెండు ఎకరాల భూమిని తన సొంత పట్టా భూమిలో కలుపుకొని అనుభవిస్తున్న అతహర్ అహ్మద్ మరియు పది గుంటల భూమిని ఆక్రమించి ఇందులో బెల్టు షాపు, లిక్కర్,గుడుంబా వ్యాపారం,సిటింగ్స్ యదేచ్ఛగా నిర్వహిస్తున్న చింతల కిష్టయ్య లపై చర్యలు తీసుకోవాలని కామ్రేడ్ కొంగరి నారాయణ స్మారక విజ్ఞాన సేవా సంఘం ముస్త్యాల ట్రస్టు అధ్యక్షులు కొంగరి వెంకట మావో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శుక్రవారం రోజున మండల తహసిల్దార్ దిలీప్ కుమార్ కి వినతి పత్రాన్ని అందించడం జరిగింది.ఈ సందర్భంగా కొంగరి వెంకట మావో మాట్లాడుతూ 1197 సర్వేనెంబర్ లో పూర్వం నుండి గ్రామానికి ఆనుకొని ఉన్న ప్రభుత్వ పంచరావి భూములలో జడ్పీహెచ్ఎస్ హైస్కూలు,ప్రైమరీ స్కూలు,మోడల్ స్కూలు,గ్రామ పంచాయతీ భవనం,పోస్ట్ ఆఫీస్ భవనం, అంగన్వాడి కేంద్రం,ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం,గ్రామస్తుల ఇండ్లు ఉన్నాయని దీనికి ఆనుకొని అతహర్ హమ్మద్ సొంత వ్యవసాయ భూములు ఉన్నందున ఈ పంచరావి భూమిని అందులో కలుపుకొని అక్రమంగా అనుభవిస్తున్నాడని దీనిని వెలికి తీయాలని గ్రామంలో ఇంటి స్థలాలు లేని పేదలు అనేకమంది ఉన్నారని వారికి ఇందులో ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకునేందుకు అవకాశం కల్పించాలని మరియు చింతల కిష్టయ్య తను సిద్దిపేట జనగామ రహ దారి మెయిన్ రోడ్డు పక్కన దాదాపు పది గుంటల భూమిని ఆక్రమించి బెల్టు షాపు లిక్కర్ గుడుంబా వ్యాపారం ఉదయం ఆరు గంటల నుంచి రాత్రి పన్నెండు వరకు సిట్టింగ్స్ ఇల్లీగల్ దందా నడుపుతూ గ్రామ ప్రజలను యువతను,కొన్ని కుటుంబాలను విచ్ఛిన్నం చేస్తున్నాడని ఈ బెల్ట్ షాపు పక్కన ప్రభుత్వ ఆసుపత్రి, మోడల్ స్కూల్ గర్ల్స్ హాస్టల్,ఉన్నప్పటికీ యదేచ్ఛగా తన ఇల్లీగల్ కార్యక్రమాలను నిర్వహిస్తున్నాడని దీన్ని వెంటనే తొలగించే విధంగా చర్యలు తీసుకోవాలని వీరు ఆక్రమించిన పంచరావి ప్రభుత్వ భూమిని ప్రభుత్వం స్వాధీనపరచుకోవాలని డిమాండ్ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో రేపాక కుమార్,గుండ్ర రవీందర్,చింతకింది డానియల్,కర్రె సత్తయ్య,కొంగరి చంద్ర మజుందార్,తరిగొప్పుల సహదేవులు,ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# శ్రీముఖలింగేశ్వరుని 15 రోజుల ఆదాయం రూ.4,14,818/-



జలుమూరు: ఫిబ్రవరి 20 (ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక):జలుమూరు మండలం శ్రీముఖ లింగేశ్వరుని హుండీ శుక్రవారం లెక్కించగా,గత 15 రోజులు గాను రూ.4,14,818 ఆదాయం వచ్చినట్టు ఆలయ ఈవో కే. ఏడుకొండలు వెల్లడించారు.శివ రాత్రి ఉత్సవాలు అనంతరం ఆలయ హుండీ లెక్కింపు కార్యక్రమంలో ధర్మకర్తల మండల చైర్మన్ మరియు సభ్యులు, ఆలయ అర్చకులు,శ్రీ సత్యసాయి సేవా సమితి సభ్యులు, భక్తులు మరియు సిబ్బంది పాల్గొన్నారు. శ్రీ సహాయ కమిషనర్ వారి ఆదేశాల ప్రకారం పర్యవేక్షణకు మందస గ్రూప్ దేవాదాయ శాఖ కార్యనిర్వహణ ఆధికారి యస్.నాగేశ్వరరావు పాల్గొన్నారు

# ప్రపంచ శాంతి కోసం ఫిబ్రవరి 22న చలో చెన్నై



మన ప్రజా ప్రతినిధి దినపత్రిక,చేర్యాల జనగామ నియోజకవర్గం:జనగామ నియోజకవర్గం, చేర్యాల పట్టణ కేంద్రంలోని స్థానిక అంబేద్కర్ చౌరస్తా వద్ద ఎర్రగుంట ప్రభాకర్ ఆధ్వర్యంలో కేఏ పాల్ శాంతి మహాసభ కోసం సమావేశం ఏర్పాటు చేయడం జరిగినది.ప్రపంచ శాంతి కోసం ఫిబ్రవరి ఇరవై రెండవ తారీకున కె.ఎ.పాల్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున చెన్నై మహా పట్టణంలో వై. ఎం.సి.ఏ నందన గ్రౌండ్లో మీటింగ్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.ఈ సందర్భంగా సిద్దిపేట జిల్లా కోఆర్డినేటర్ ఎర్రగుంట ప్రభాకర్,మాట్లాడుతు ప్రపంచ దేశాలలో యుద్ధాల వల్ల ఏ ప్రయోజనం లేక దేశాల మధ్య ప్రేమ,సంతోషము,సఖ్యత, లేకపోవడం వల్ల ఆస్తి నష్టము ప్రాణ నష్టము జరిగి దేశాలు ఆర్థిక సంక్షోభం లోకి కూరుకొని పోవడం వల్ల ప్రపంచ దేశాలు తీవ్ర నష్టాల్లోకి వెళ్తున్నాయని. ఇవన్నీ జరగకుండా ఉండాలంటే శాంతి, సామరస్యం,ఉండాలి కాబట్టి కె.ఏ.పాల్, ప్రపంచ దేశాల శాంతి కోసం చెన్నై పట్టణంలో పెద్ద ఎత్తున ప్రపంచ శాంతి సభ ఏర్పాటు చేయడం జరుగుతుందని,తెలుగు రాష్ట్రాల నుండే కాక దేశం నలుమూలల నుండి ప్రజలు తరలివచ్చి ఈ సభను విజయవంతం చేయాలని అన్నారు. ప్రపంచ దేశాలలో శాంతిని,ఐక్యతను కల్పించడం కే.ఎ.పాల్ ద్వారా సాధ్యమవుతుందని ప్రపంచ దేశాల మేధావులు తెలియజేస్తున్నారు. ప్రపంచ దేశాలు శాంతి మార్గంలో నడవాలని పాల్ పిలుపునిచ్చారు.ఈ మీడియా సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు అందేఅశోక్,ఎలుగల శ్రీనివాస్,మల్లి గారి భూమయ్య,రామదాస్, వీరయ్య,సిపిఐ నాయకులు ఈరి భూమయ్య,నంగి కనకయ్య,యాకోబు, పాల్సన్ రాజ్, దానియేలు,డానియల్, తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా చత్రపతి శివాజీ జయంతి వేడుకలు



సరుబుజ్జిలి మండలం లోని అగ్రహారం గ్రామం లో చత్రపతి శివాజీ జయంతి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శివాజీ ఫోటోకి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. చత్రపతి శివాజీ ఫోటో కి తంగి చంద్ర భూషణ్ ఆధ్వర్యంలో ఈ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా శివాజీ ఫోటోకి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. తెలికి పెంట పంచాయతీ సర్పంచ్ అభ్యర్థి, తంగి రామకృష్ణారావు పలువురు ప్రముఖులు మాట్లాడుతూ హిందూ సామ్రాజ్య స్థాపన కోసం కృషిచేసిన, పోరాడిన యోధుడు శివాజీ ఆశయాల సాధనకు యువత కృషి చేయాలని అన్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంత యువత శివాజీ అడుగుజాడల్లో నడవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కొర్ను అప్పన్న అప్పారావు మాజీ చైర్మన్ కొర్ను రాజారావు భద్రయ్య అప్పన్న తంగి తవిటయ్య తో పాటు పలువురు పాల్గొన్నారు.

# బండారుపల్లి లో భాషోత్సవాలు 2026



ప్రజా ప్రతినిధి ఏర్పేడు మండలం: జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బండారుపల్లి లో లాంగ్వేజ్ ఫెస్టివల్స్ 2026 ఘనంగా జరిగాయి భాషోత్సవంలో భాగంగా ఈరోజు ఆంగ్ల భాష పైన మరియు హిందీ భాష పైన తెలుగు భాష పైన ప్రాముఖ్యతను పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి రాజ వేలు క్షుణ్ణంగా వివరించడం జరిగినది ప్రతి ఒక్కరూ భాషలపైన పట్టు సాధించే విధముగా ప్రతి ఒక్కరూ నడుం బిగించాలని తెలుగు భాషను తెలుగు రాష్ట్రాలలో, దేశవ్యాప్తంగా హిందీ భాష ను ఎలా ఉపయోగించాలో ఇంగ్లీషు భాషను ఎక్కడ ఎప్పుడు ఉపయోగించాలో వివరించడం జరిగినది. ప్రతి ఒక్కరూ భాష ల పైన పట్టు సాధించాలని కోరారు. ఆంగ్ల ఉపాధ్యాయుడు సుబ్రహ్మణ్యం విద్యార్థులకు వకృత్వ పోటీలు, వ్యాస రచన పోటీలు ఇంగ్లీష్ భాష పైన నిర్వహించి ప్రథమ, ద్వితీయ,తృతీయ బహుమతులను ప్రధానం చేయడం జరిగినది ఈ కార్యక్రమంలో చిట్టిబాబు, ద్వారకనాథరెడ్డి, సురేష్ బాబు, రాధా కుమారి, వెంకటేశులు మరియు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొనడం జరిగినది.

# విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో ఘనంగా చత్రపతి శివాజీ జయంతి



మన ప్రజాప్రతినిధి/మనకొండూరు ఫిబ్రవరి :ఇల్లంతకుంట మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో విశ్వహిందూ పరిషత్ మండల అధ్యక్షుడు ఎగుర్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో హిందూ సామ్రాట్ చత్రపతి శివాజీ జయంతి కార్యక్రమంలో ఇల్లంతకుంట గ్రామ సర్పంచ్ మామిడి రాజు పాల్గొన్నారు. ఎగుర్ల శ్రీనివాస్ మాట్లాడుతూ 16వ శతాబ్దంలో అసంఘటితంగా ఉన్న హిందూ సమాజాన్ని జాగృతి పరిచిన మహోన్నతమైన వ్యక్తి చత్రపతి శివాజీ అన్నారు. చత్రపతి జయంతి కార్యక్రమానికి విచ్చేసినటువంటి యువకులకు, ప్రజాప్రతినిధులకు ,గ్రామ ప్రజలకు ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలుపుతున్నాను. ఇల్లంతకుంట గ్రామ సర్పంచ్ మామిడి రాజు మాట్లాడుతూ 1630 సంవత్సరములో జిజియా మాతకు జన్మించిన చత్రపతి శివాజీ 16 సంవత్సరాల వయసులోనే మొట్టమొదటిగా తోరణాకోటను జయించాడు. అనంతరం అనేక కోటలను జయించి 1674 సంవత్సరంలో పట్టాభిశక్తుడు అయినాడు. చత్రపతి శివాజీ పరిపాలనలో కులము మతము బేధం లేకుండా సుపరిపాలన అందించిన గొప్ప వ్యక్తి అన్నారు. అలాంటి మహనీయుల ఆశయాలను యువకులు గ్రామ ప్రజలు ఆదర్శంగా తీసుకోవాలని కోరుతున్నాను. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ ముగు నాగరాజు శర్మ,గ్రామ పంచాయతీ పాలకవర్గం, ఆర్ఎస్ఎస్ కరీనగర్ జిల్లా పర్యావరణ ప్రముక్ బత్తిని ఆంజనేయులు,ఖండ కార్యవాహ తాటిపల్లి మహేష్ తాటిపల్లి మహేష్,వ్యవస్థ ప్రముక్ కాసుపాక కిషన్ ,సేవా ప్రముక్ బొల్లం ధనుంజయ్, స్వామి వివేకానంద ఇల్లంతకుంట మండల ఉత్సవ సమితి అధ్యక్షులు డాక్టర్ జగన్మోహన్ రావు,స్వామి వివేకానంద గ్రామ సేవా సమితి అధ్యక్షులు మామిడి పరుశురాం, నాయకులు మామిడి నరేష్, సాయి గౌడ్, మల్లేశం, కూనబోయిన బాలరాజ్ గ్రామ ప్రజలు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.

# టిడిపి పార్టీ బలోపేతం కోసం నాయకులు కలయిక....



ప్రజా ప్రతినిధి ఏర్పేడు మండలం :ఈరోజు ఏర్పేడు మండలం గుడిమల్లం & గుండ్లకంచ్రిగ బూత్ లలో టీడీపీ పార్టీ భలోపేతం చేయటం కోసం చర్చిచుకోవటం జరిగింది, ఏర్పేడు మండల టీడీపీ పార్టీ అధ్యక్షులు పేరం నాగరాజ నాయుడు .ఆధ్వర్యంలో నాయి బ్రాహ్మణ ఛైర్మన్ సదాశివమ్ గారు గుడిమల్లం పరశురామేశ్వర స్వామి గుడి ఛైర్మన్ బత్తల గిరి నాయుడు . హాజరైనారు ,గ్రామాలలో సూపర్ సిక్స్ గురించి మంచి స్పందన ఉన్నది అని పెద్దలు చెప్పడం జరిగింది, అదేవిదంగా బడ్జెట్ లో అందరికి న్యాయం జరిగేలా బడ్జెట్ కేటాయించటం జరిగింది అని చర్చిచుకోవటం జరిగింది, గ్రామాలలోని కొన్ని సమస్యలను కూడ నాయి బ్రాహ్మణ చైర్మన్ సదాశివామ్ కి వివరించటం జరిగింది, వారు మీ సమస్యలను పై స్థాయికి తీసుకొనివెళ్లి పరిష్కరిస్తామని హామీ ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమం లో క్లస్టర్ఇంచార్జెస్ కేశినేని సుబ్రహ్మణ్యం& బాబు నాయుడు, సురేష్, పద్మనాభనాయుడు, మస్తాన్, శ్రీధర్ నాయుడు,బత్తినాయుడు, దామునాయుడు, నాదముని నాయుడు, మునేశ్వర్ నాయుడు,శేఖర్ వై మనోహర్ నాయుడు తదితరులు పాలుగున్నారు.

# జీవశాస్త్ర రంగానికి పెద్దపీట చౌక మందులే లక్ష్యం

**- ఏఐ, డేటా సెంటర్లకు మౌలిక సదుపాయాలపై దృష్టి**
**- నిరుపేదలకు అందుబాటు ధరల్లో ప్రాణాధార ఔషధాలు**
**- బయో ఏషియా 23 సదస్సులో మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు**



హైదరాబాద్, (మనప్రజాప్రతినిధి): రాష్ట్రంలో ఏఐ మరియు డేటా సెంటర్ల అభివృద్ధికి అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు ప్రజా ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తోందని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలిపారు. జీవశాస్త్ర రంగంలో పరిశోధన, ఆవిష్కరణలకు పెద్దపీట వేస్తూ తక్కువ ఖర్చుతో ఔషధాల అభివృద్ధిని ప్రోత్సహిస్తున్నామని వెల్లడించారు. బయో ఏషియా 23 అంతర్జాతీయ సదస్సులో మాట్లాడిన మంత్రి, నిరుపేదలకు చౌకగా ప్రాణాధార మందులు అందించాలన్నదే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. సాంకేతిక పరిజ్ఞానం, పరిశోధన, పెట్టుబడుల సమన్వయంతో రాష్ట్రాన్ని జీవశాస్త్ర రంగంలో ప్రపంచ స్థాయి కేంద్రంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని చెప్పారు. ఏఐ ఆధారిత పరిశోధనలు, డేటా ఆధారిత వైద్య పరిష్కారాలు భవిష్యత్ వైద్య రంగానికి దిశానిర్దేశం చేస్తాయని మంత్రి పేర్కొన్నారు. పరిశ్రమలు, శాస్త్రవేత్తలు, విద్యాసంస్థలు కలిసి పనిచేస్తే ఔషధ రంగంలో నూతన ఆవిష్కరణలు సాధ్యమవుతాయని వివరించారు. తెలంగాణను జీవశాస్త్ర, ఔషధ రంగాల్లో అగ్రగామిగా నిలబెట్టడమే లక్ష్యమని అన్నారు. ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల వల్ల రాష్ట్రంలో పెట్టుబడులు పెరుగుతున్నాయని, యువతకు ఉపాధి అవకాశాలు విస్తరిస్తున్నాయని మంత్రి తెలిపారు. సమగ్ర ప్రణాళికతో జీవశాస్త్ర రంగాన్ని బలోపేతం చేసి ప్రజలకు నాణ్యమైన, అందుబాటు ధరల్లో వైద్య సేవలు అందించేందుకు కట్టుబడి ఉన్నామని పునరుద్ఘాటించారు.

# క్యాన్సర్ బాధితురాలికి బాసట
## ఆర్థిక సాయం అందజేసిన ఉపాధ్యాయులు, విద్యార్థులు




మనప్రజాప్రతినిధి/రాజన్నసిరిసిల్ల,:విధి ఆడిన వింత నాటకంలో ఒకవైపు కన్నప్రేమను కోల్పోయి, మరోవైపు ప్రాణాంతక వ్యాధితో పోరాడుతున్న ఒక తల్లి దీనగాథ ఇది. రాజన్న సిరిసిల్ల జిల్లా శివనగర్ ప్రాథమిక పాఠశాలలో ఒకటవ తరగతి చదువుతున్న ఎం. నికేష్ అనే విద్యార్థి గత ఏడాది డిసెంబర్ 24న ప్రమాదవశాత్తూ నీటి సంపులో పడి మరణించిన సంగతి తెలిసిందే. కన్నకొడుకు దూరమైన బాధ నుంచి కోలుకోకముందే, నికేష్ తల్లి లావణ్య ప్రస్తుతం క్యాన్సర్ మహమ్మారితో పోరాడుతు న్నారు. నిరుపేద కుటుంబం కావడంతో చికిత్సకు అవసరమైన ఖర్చులు భరించలేక ఆమె తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కదిలించిన విషాదం.. మానవత్వం చాటుకున్న బడిలావణ్య గారి దయనీయ స్థితిని చూసి చలించిపోయిన శివనగర్ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థులు తమ వంతు సహాయంగా ముందుకు వచ్చారు. ఉపాధ్యాయ బృందం: ₹8,500పాఠశాల విద్యార్థులు: ₹2,000మొత్తంగా ₹10,500 నగదును ఆమెకు అందజేసి తమ మానవత్వాన్ని చాటుకున్నారు. దాతలకు విన్నపం ఒకవైపు కొడుకును కోల్పోయిన పుట్టెడు దుఃఖం, మరోవైపు క్యాన్సర్ చికిత్సకు అవసరమైన ఆర్థిక భారం ఆమెను కుంగదీస్తున్నాయి. దాతలు, స్వచ్ఛంద సంస్థలు ఉదార స్వభావంతో స్పందించి ఆర్థికంగా ఆదుకోవాలని పాఠశాల సిబ్బంది మరియు స్థానికులు కోరుతున్నారు. సహాయం చేయదలచిన వారు ఈ క్రింది నెంబర్ ద్వారా నేరుగా సంప్రదించవచ్చు లేదా ఫోన్ పే (ఫోన్ పే) చేయవచ్చుపేరు: లావణ్యఫోన్ పే నంబర్: 7673942449

# ఐలాపూర్‌లో ఇందిరమ్మ ఇండ్ల పనులపై కలెక్టర్ సమీక్ష

**- నిర్మాణాలు వేగవంతం చేయాలని ఆదేశం**
**- లబ్ధిదారులకు ఐదు లక్షల ఆర్థిక సహాయం**
**- ధరల నియంత్రణ, నాణ్యతపై ప్రత్యేక దృష్టి**



జగిత్యాల, (మనప్రజాప్రతినిధి): కోరుట్ల మండలం ఐలాపూర్ గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ పరిశీలించారు. ఇండ్ల నిర్మాణ పనులు ఆలస్యం కాకుండా వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మంజూరైన అన్ని ఇందిరమ్మ ఇండ్లను పూర్తిస్థాయిలో గ్రౌండింగ్ చేయాలని తెలిపారు. ప్రతి ఇంటి నిర్మాణానికి తెలంగాణ ప్రభుత్వం ఐదు లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందజేస్తోందని పేర్కొన్నారు. ఇటుక, కంకర, బేస్మెంట్ తదితర నిర్మాణ సామగ్రి ధరలు నియంత్రణలో ఉండేలా అధికారులతో కమిటీ ఏర్పాటు చేయాలని సూచించారు. లబ్ధిదారులకు ధరలు భారంగా మారకుండా పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. నిర్మాణ పనులు వెనుకబడిన చోట వేగం పెంచాలని, కేటాయించిన లక్ష్యాలను గడువులోపు పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ప్రభుత్వం నిర్దేశించిన ప్రమాణాలకు అనుగుణంగా ఇండ్ల నిర్మాణం జరగాలని, అవసరమైన మేస్త్రీలు, కార్మికులను సమయానికి ఏర్పాటు చేసుకోవాలని లబ్ధిదారులకు సూచించారు. ఆర్థిక సమస్యలు ఉన్నవారు సహకార సంఘాల ద్వారా రుణాలు పొందాలని తెలిపారు. దశలవారీగా బిల్లుల చెల్లింపులు ఆధార్‌కు అనుసంధానమైన లబ్ధిదారుల ఖాతాల్లో నేరుగా జమ అవుతాయని కలెక్టర్ వివరించారు. అనంతరం మార్కింగ్, బేస్మెంట్, స్లాబ్ దశలో ఉన్న ఇండ్లను పరిశీలించి లబ్ధిదారులతో నేరుగా మాట్లాడారు. ఇండ్ల నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేసి గృహప్రవేశం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల ఆర్డీవో జీవాకర్ రెడ్డి, తహసీల్దార్, ఎంపిడివో మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు